## మా ఇతర ప్రచురణలు

| | | |
|---|---|---|
| 1. | అవధూతలీల | 40-00 |
| 2. | అవధూత బోధామృతం | 15-00 |
| 3. | స్వామి సన్నిధి | 15-00 |
| 4. | శ్రీ వెంకయ్యస్వామి అరవం | 3-00 |
| 5. | స్వామి కృప | 1-50 |
| 6. | పిలిచిన పలికే దైవం | 1-50 |
| 7. | మౌనబోధ | 1-50 |
| 8. | పూజ | 1-50 |
| 9. | ధర్మమూర్తి | 1-50 |
| 10. | శ్రీ మాష్టారి మంచిమాట | 5-00 |
| 11. | అవధూత లీల ఇంగ్లీషు | 30-00 |
| 12. | శ్రీ వెంకయ్య స్వామి ఇంగ్లీషు | 3-00 |
| 13. | నాకు తెలిసిన మాష్టారు 2వ భాగము | 15-00 |
| 14. | వార్తాలాపము | 150-00 |

## రాబోవు గ్రంథములు

| | | |
|---|---|---|
| 1. | వెన్నెల పూలు (శ్రీ వెంకయ్యస్వామి) | 5-00 |
| 2. | అవధూత లీల (అరవం) | 50-00 |
| 3. | శ్రీ మాష్టారి మంచిమాట (2వ భాగం) | 2-00 |

సురేష్ గ్రాఫిక్స్ & ఆఫ్‌సెట్ ప్రింటర్స్, ఫోన్:336422



# సాయి కృప



ప్రార్థన:- గురుమధ్యే స్థితం విశ్వం విశ్వమధ్యే స్థితో గురు:
గురుర్ విశ్వం నచాన్యోస్తితస్మై శ్రీ గురవేనమ:

## ఆశయము - అంకితము

సిద్ధపురుషులచరిత్ర పారాయణ సత్ సంగముల
మహిమ తెలుపుటయే. ఈ చిన్ని పుస్తక
ఆశయము.
శ్రీ మాష్టారి పాద పద్మములకు
ఈ అనుభూతి సుమం అంకితము.



శ్రీ భరద్వాజ మాష్టర్

సర్వహక్కులు:- స్వామి కృప పబ్లికేషన్స్ ట్రస్ట్, గొలగమూడి

ప్రతులకు:-
స్వామి కృప పబ్లికేషన్స్
గొలగమూడి, నెల్లూరు జిల్లా - 524 321.
వెల 1-50పై

# సత్‌సంగమహిమ

పూజ్య పాదులు ఆచార్య శ్రీ భరద్వాజ గారితో నాకు పరిచయమయ్యాక ఘమారొక సంవత్సరం పాటు నన్ను వారు మా గ్రామము (కలిచేడు) లోని శ్రీరామ మందిరంలో నిత్యం సాయి చరిత్ర పారాయణచేయమని ఎంతోదూరం బ్రతిమాలిచెప్పారు. ఇంట్లో చేసే పారాయణ ఆమందిరంలో చేస్తే గొప్ప ఫలితమని చెప్పినా నేను వినలేదు. చివరకు ఎందువల్ల మందిరంలో చదివేందుకు వెనుకాడుతున్నావని నిలదీశారు. నా పాత విద్యార్థులందరు నాపై ప్రశ్నల వర్షం కురిపిస్తారు. నా సమాధానాలతో వారు తృప్తి చెందరు. వాదోపవాదాలు గొడవలు మొదలౌతాయని జంకుతున్నానని చెప్పాను. ఓస్ దీనికేనా? ఎవరే ప్రశ్నవేసినా ఆ ప్రశ్నలన్నింటికి ఈ గ్రంధములో సమాధానాలున్నాయి. బాగా చదివితే అన్ని ప్రశ్నలూ సమాధానపడతాయని వారికొక సాయిలీలామృత గ్రంధం ఇవ్వు. ఆ గ్రంధం చదివాక కూడా వారికి అనుమానాలు ప్రశ్నలు ఉంటే నాదగ్గరకు తీసుకురా. మీ ఇద్దరికీ నేనే చార్జీలు భరిస్తాను అన్నారు. ఇక ఏమీ మాట్లాడ వీలుగాక మందిరంలో చదవను మొదలుపెట్టాను.

చదవను మొదలు పెట్టిన మరురోజు నుండి నా ఓర్పుకు పరీక్షమొదలైంది. ఏ శుభకార్యము ఆరంభించబోయినా బాబా కోపోద్రిక్తులవడం మామూలేగదా! "ఎంత తినాలని ఇక్కడ చదువుతున్నావోచెప్పు" అనేవాడు నిషాచేసివచ్చిన ఎదురింటి రామక్రిష్ణయ్య. దొరికినంత తినాలనే వచ్చాను. నీవు వచ్చి కూర్చో నీకు భాగమిస్తాను అనే వాణ్ణి. రాత్రి 8 గం.. నుండి పదిగంటల వరకు ఒక్క అక్షరం చదువనివ్వకుండా రచ్చచేయసాగాడు.

సత్‌సంగీయులంతా అతనిని తన్ని నెట్టి వేయాలంటారు. "ఇది మన సబూరికి పరీక్ష. అందరిలో బాబాను చూచే సత్‌గుణము మనం నేర్చుకోవాలని



బాబా సంకల్పమని చెప్పి శాంత పరుస్తూ వచ్చాను. చిత్రం-ఒక్క వారం కాగానే పెండ్లికెదిగిన తన కుమార్తెను నిత్యం సత్సంగానికి పంపసాగాడు. తాను మరలా ఆచాయలకే రాలేదు. తన టీ కొట్టు దగ్గర మా ప్రస్తావన వచ్చి సత్‌సంగాన్ని తక్కువగా మాట్లాడిన వాళ్ళకు వార్నింగ్ ఇచ్చేవాడు.

ఈ రామకృష్ణయ్యకే ఆ తర్వాత కొన్నాళ్ళకు పక్షవాతం వచ్చినడువలేని స్థితికి వచ్చాడు. వైద్యానకి నెల్లూరు పోతే తాను భరించలేనంత ఖరీదు గల మందులు వ్రాశారు. నిస్సహాయంగా మంచాన ఉన్నప్పుడు ఒక స్నేహితుని సలహామీద విద్యానగర్‌లో శ్రీ భరద్వాజ మాష్టర్ గారి దగ్గరకు తీసుకువెళ్ళారు. సార్ నెలకు వెయ్యిరూపాయల మందులు ఆరు నెలలు వాడాలన్నారు. అంత శక్తి లేని వాణ్ణి అని బాధపడ్డాడు. నీవొక ప్రామిస్ చేస్తే పైసా ఖర్చులేకుండా బాబానీకు బాగుచేస్తాడు అన్నారు. అక్కడ ఇకమీదట త్రాగనని ప్రమాణంచేశాడు. ఆరోగ్యవంతుడై వారంలోగా తిరిగి టీ కొట్టు నడవసాగాడు.

ఆనాడు నేనలా ఎందుకు సత్‌సంగానికి వెళ్ళేవాడినో ఇప్పుడు నేను చెప్పలేను. అలా నన్ను నడిపించిన శక్తి శ్రీ మాష్టారిదే. మామూలు రోజాలే గాక తుఫాను వచ్చినా సరే 5ని తక్కువ 8 గం.. రాత్రి వెళ్ళి మందిరం గంట కొట్టే వాణ్ణి. తుఫాను వల్ల ఎవ్వరూ రాకుంటే నేనొక్కడినే బాబాకు పూజచేసి నమస్కరించి వచ్చే వాడిని. ఇక కొన్నాళ్ళకు గ్రామమంతా సాయి లీలలే. వీటిని రాబోవు పేజీలలో చూస్తారు. విద్యానగర్‌లో మాష్టారు వద్ద కష్టాలు చూచి మందిర నిర్మాణమే వద్దన్నాను. సాయి సంకల్పించాక మన అడ్డంకు నిలుస్తుందా.

నా ప్రమేయం లేకుండా గ్రామస్తులే కమిటీ ఏర్పడి షిరిడీ సాయి సత్‌సంగ సభ అనే పేరుతో సంస్థ రిజిష్టరు చేశారు. అందరి సహకారంతో సాయి మందిరం వెలసింది. శ్రీ మాష్టారు ప్రారంభోత్సవం చేసిన చివరి మందిరం ఇదే. వారి

సిరమున పుష్పములు, పైన ఆకుపచ్చని శాలువాతో దర్శనమిచ్చే చిత్ర పటం ఈ మందిర ప్రారంభోత్సవంలో తీసినదే. కలిచేడే కాక తురిమెర్ల, వరసారెడ్డి పల్లె మొదలైన గ్రామాల వారికి కూడా శ్రీ సాయి కృప అనుభవమౌతుంది. ఆ సాయి తండ్రి అందరిసేవలందుకొంటున్నారు. నిత్య సత్సంగం పూజలు జరుగుతున్నాయి. ఆ సత్సంగ మహిమ తెలిపే లీలలు చూస్తాము.

శ్రీ సాయి మందిరం ఎలా కట్టాలో విద్యానగర్‌లో శ్రీ మాష్టారి పర్యవేక్షణలో చూచాక అలాగే చేయదలచాము. మందిరం కట్టే స్థలంలో చెట్లు కొట్టడం భూమిలోని మొక్కలు తీయడం కూలీలు లేకుండా బాబానామం చెప్పుకుంటూ నేనూ, స్కూలు పిల్లలూ చేశాము. ఆ తర్వాత నిత్యం మధ్యాహ్న విరామ సమయంలో బాబా కథలు చెప్పుకుంటూ ఆ స్థలంలో కాలక్షేపం చేసే వాణ్ణి. మందిరానికి గ్రానైట్ రాళ్ళు తోలాక నేను శ్రీ వెంకయ్య స్వామి వారి ఆజ్ఞ మేరకు గొలగమూడిలో ఉండసాగాను. మూడు సంవత్సరములు మందిరం పనిజరుగ లేదు. శ్రీ మాష్టారు ఎలాగైనా మందిరం పని పూర్తి చేయమని తొందర చేయసాగారు. శ్రీ మాష్టారు సమాదిచెందే కాలమొచ్చిందని అమహనీయునికి తెలుసు. స్కూలు పిల్లలు నేను మధ్యాహ్న విరామ సమయంలో మంది ఆవరణంలో బాబా చరిత్ర చదువుతున్నాము. పైన ఎండ, క్రింద కాలిపోయే ఇసుక. చెప్పులు పైన కూర్చొని చదవసాగము. నాలుగురోజుల్లో పిల్లలే పాత గోతాలు తెచ్చారు. కొన్ని నెలలు ఇలా జరిగింది.

ఐదు సెంటర్సులో నెల్లూరు, గూడూరు, వెంకటగిరి, విద్యానగర్, ఒంగోలులో ఒక్కొక్క చోట వెయ్యి రూపాయలు దండాలని అన్నీ రూపాయిటికెట్లు కొట్టించి ఈ పవిత్ర కార్యానికి ఒక్కొక్కరి దగ్గర ఒక్కొక్క రూపాయిమాత్రమే తీసుకోవాలని తలచాను. బాబా ఒక కంట్రాక్టరు గారికి స్వప్నంలో నన్ను చూపించి "ఆయన బిక్షకు పోతున్నాడు. ఆ పని నీవు చేయరాదా?" అని చెప్పారు. ఆ



కంట్రాక్టరే తన సొంత డబ్బుతో దగ్గరుండి మందిర మంతా కట్టించారు. శ్రద్ధా భక్తులతో వారి చరిత్ర పారాయణ చేస్తూ నిత్యం ఒకే కాలనిర్ణయం పాటిస్తూ తపస్సు వలె చేస్తుంటే సాయినాధుడే తన మందిరం నిర్మించుకుంటారు.

## పిలిచిన పలికే దైవం శ్రీ సాయి

1978వ సం.. వేసవి శెలవులలో ఎవరైన ఒక మహాత్ముని సన్నిధిలో గడపదలచాను. నా దృష్టిలో 1. భగవాన్ శ్రీ వెంకయ్య స్వాములవారు 2. పూండి స్వామిగారు 3. జిల్లేడమూడి అమ్మ 4 శ్రీ భరద్వాజ మాష్టరుగారు వున్నారు. వీరిలో ఎవరిదగ్గర వుండాలా అనేది సమస్య. ప్రతి వారిదగ్గర ఏదో ఒక ఇబ్బంది వుంటుంది, ఈ విషయం తేల్చుకోలేక చాలాసేపు మదనపడ్డాను. చివరకు శ్రీ సాయినాధునే సలహా అడుగ నిశ్చయించుకున్నాను. ఈ నిర్ణయం కూడా సాయి ఆదేశమేనని ఇప్పుడు నాకు తెలుస్తుంది.

నేను పూజచేసి కర్పూరహారతి ఇచ్చేలోగా నేను ఏ మహాత్ముని సన్నిధిలో వుండాలో తెలియజేస్తూ ఒక లెటరుగాని, ఒక మిత్రుడువచ్చి సలహా ఇవ్వడం గానీ జరుగాలనీ అదే సాయి సలహాగా భావిస్తానని బాబాకు చెప్పుకొని పూజచేసి కర్పూరహారతిచ్చినా గానీ అలాంటిదేమీ జరుగలేదు. "బాబా! మిమ్మలను నేనే విషయములోను సలహా కోరలేదు. ఇప్పుడీ విషయమై నాకు తగుసలహా లభించని పక్షమున మీరు" పిలిచిన తక్షణం నా భక్తుని ఎదుట నేను సర్వదా వుంటాను" అని చెప్పినమాట వట్టిదనుకోవాలి. లేకుంటే నన్ను మీరు మీ భక్తునిగా అంగీకరించలేదనియైన తలవగలను. అని మనసులో చెప్పుకున్నాను. వెంటనే శ్రీ సాయిలీలామృతం తెరిచినట్లయిన నా సమస్య తేలిపోతుందని నా ఆత్మలో గట్టిగా తోచింది. వెంటనే "బాబా నేను శ్రీ ఇ. భరద్వాజ గారు వ్రాసిన శ్రీ సాయి లీలామృతం 1వ ముద్రణ పుస్తకం తెరుస్తాను. ఎడమవైపు పేజీలో మొదటి లైనులో ఏ గ్రామం పేరు వస్తే ఆ గ్రామంలో మీ ఆజ్ఞగా భావించి

వుంటాను" అని చెప్పుకొని తెరిచాను. 96వ పేజీ తెరుచుకుంది. నేను ప్రథమంగా షిరిడీ దర్శించాను" అనే వాక్యముంది. నా ఆనందమునకంతులేదు. కానీ మరుక్షణమే బాబామీద భారంవేశాను. షిరిడీ వెళ్ళేందుకు నా దగ్గర పైసా లేదు. నీ యిష్టం ఎలా తీసుకువెళతావో నీ దయ. నేను మాత్రం అప్పుచేయను అని చెప్పి ఆ గ్రామంలో వుంటే ఎవరిదగ్గరైనా ఈ విషయం చెపితే వాళ్ళే పైకం సర్దుతారని, గనుక గ్రామంలో వుండకూడదని విద్యానగర్ వెళ్ళి కూర్చున్నాను.

6 నెల క్రిందట యల్.టి.సి. అడ్వాన్స్ యిమ్మని అర్జీ పెట్టివున్నాను. కానీ అడ్వాన్సు ఇవ్వము. వెళ్ళివచ్చాక బిల్లులు పెట్టుకుంటే పైకం ఇస్తామని నాకు రిప్లయివ్రాసి ఫైలు తీసివేశారు. శ్రీ సాయినాథుడు చిత్రమైన రీతిలో మరలా ఆ ఫైలుకు ప్రాణంపోశాడు. మా డిపార్టుమెంటులో వాదోపవాదాలు జరిగి యల్.టి.సి అడ్వాన్స్ ఇచ్చేటట్లు ఆఫీసరును ఒప్పించుకున్నారు. బడ్జెట్‌లో కొద్దిమొత్తమే వుంది. కానీ ప్రతి ఒక్కరూ 6 వేలకు తగ్గకుండా అప్లికేషన్లు పంపారు. ఆఫీసరుకు ఎవరికియిచ్చి ఎవరికి లేదనాలి అనేది సమస్య అయింది. ఎవరికి యిచ్చినా మిగిలిన వాళ్ళకోపానికి గురికావాలి. అందుకని అప్లికేషన్లలో ఎవరు ముందువేసివుంటే వారికి యిస్తామని తీర్మానించుకున్నారు. నిజానికి నా ఫైలు రన్నింగులో లేకపోయినా శ్రీ సాయి వారిచేత నాదే మొదటి అప్లికేషనుగా తీర్మానింపజేసి వేయి రూపాయలు అడ్వాన్సు ఇచ్చినట్లు విద్యానగర్‌కు టెలిగ్రాం ఇచ్చారు. ఆ విధంగా నా పిలుపునకు సమాధానమిచ్చి నాకు షిరిడీ చూపారు.

1981 మార్చి నెలలో మామరదలు సుజాతమ్మకు కామెర్ల వలన ప్రమాద పరిస్థితి ఏర్పడింది. సుజాతమ్మ తండ్రి నెల్లూరులో నాటు వైద్యం చేయించాలని ఆమె భర్త మద్రాసు తీసుకపోవాలని పట్టుబట్టారు. వాళ్ళిద్దరూ ఏదీ తేల్చుకోలేక నన్ను సలహాయిమ్మని ఊపిరాడనీయకుండా వేటాడారు. ఆమె ప్రమాదస్థితిలో వుంది. ఏమి చెప్పినా బాధే. నీ వల్ల ఇలా అయిందని ఒక పార్టీ తప్పక నిందిస్తుంది.



నాకు బి.పి. వచ్చేటంత నరాల టెన్షన్ అయింది. చివరకు నా మనను ఆలోచనలు మాని బాబాను ఆశ్రయించింది. "బాబా నీవు చెప్పినట్లుగా వాళ్ళకు చెప్పను. నేను వారికి ఏమి చెప్పాలో నాకు సలహా ఇవ్వండి. శ్రీ సాయి లీలామృతం తెరుస్తాను. ఎడమవైపు మొదటిలైనులో మీ సలహా లభింపజేయండి. " అని తెరిచాను. మహాద్భుతం. ఏ చికిత్స అవసరం లేదు నీ వ్రణాన్ని గోటితో తీసేశాను అని బాబా చెపుతున్నారు. భరద్వాజ గారి సాయిలీలామృతం 2వ ముద్రణ 130 వ పేజీ. ఐదువందల పేజీలకు పైన గల ఆ మహాగ్రంథంలో చికిత్స విషయం గల ఆ పేజీ తెరచుకోవడమే అద్భుతం కాదా!

ఇదే విధంగా ఒక ఇంటిని పోష్టాఫీసుకు బాడుగకు ఇవ్వమని కొందరు పోష్టాఫీసుకు ఇస్తే ఇక ఖాళీ చేయరు వద్దని కొందరు. నాతల పగిలిపోతుంది. పోష్టాఫీసుకు ఇవ్వకుండా మరొకరికిస్తే బాడుగవసూలుచేయడం చాలా కష్టం. కొన్నాళ్ళకు ఇల్లు నాదేనని తిరుక్కునేది కూడా కలదు. విధిలేని పక్షంగా మరలా బాబానే ప్రార్థించి నా తలభారం తొలగించు ప్రభూ అని "సాయి లీలామృతం తెరిచాను కుంభవృష్టి కురిసింది. భక్తులకు తల దాచుకోనుటావులేదు అని వుంది, కుంభవృష్టి కురవడమంటే (ధనం) బాడుగ బాగా వస్తుంది. తలదాచుకోను వీలుండదని తలచి పోష్టాఫీసు వారికే బాడుగకిచ్చాను.

కలిచేడులో మేము శ్రీరామాలయంలో ప్రతినిత్యం పది మంది చేరి సత్సంగము చేస్తూ బాబాను పూజించే వాళ్ళము. దాని ఫలితంగా ఆ గ్రామంలో అనేక మందికి బాబామందిరం కట్టించాలని అందుకు నన్ను పూనుకోమని బలవంతం చేశారు. విద్యానగర్ మందిరం వలన మాష్టరు గారికి వచ్చిన దూషణలు చూచి నాకు ఆ పనిలో తల దూర్చడం ఇష్టంలేదు. చివరకు బాబా అనుమతినే కోరాను.

ఆరోజు శ్రీ రామమందిరంలో "ఓం శ్రీ సాయిరాం" అఖండ నామ సంకీర్తన జరుగుతుంది."బాబా నేను శ్రీ సాయి లీలామృతం తెరుస్తాను కుడి ఎడమ పేజీలలో ఎక్కడనైన" మందిరం; చేపట్టుట; అనే పదాలు రెండూ కనీసం విడివిడిగా ఉన్నానరే ఆ పనికి పూనుకుంటాను లేకుంటే లేదు అని తెరిచాను ఎంత చిత్రమో!

బాబా నివసించిన పాతమసీదు రిపేరు చేస్తున్నారు. భక్తులు శ్రమదానం చేస్తున్నారు అనే సందేశం వుంది. సరే బాబామందిరమే మసీదు. శ్రమధానం చేయమన్నారు. కానీ నాకు పెత్తనం పనికిరాదని అందరికీ చెప్పాను. ఒక్కరు గూడా నా మాటవినలేదు. చివరకు మాష్టరు గారు కూడా మందిర కమిటీలో కార్యదర్శిగా వుండమన్నారు.

సాయినే శరణు వేడాను. నీ ఆజ్ఞకు వ్యతిరేకంగా నన్ను ఎలా ఉండమంటారు. నీదేభారం - సమశత్రౌచమిత్రేచ తథా మానావమానయో అని ఆయననే స్మరిస్తున్నాను. కమిటీ తొలి మీటింగులో ఒక మెంబరును పిలిచేందుకు నేనే వెళ్ళాను. నేను వచ్చేసరికి మిగిలిన మెంబర్లు-ప్రెసిడెంటు, ట్రెజరర్, సెక్రటరిని నియమించారు. నా పేరులేదు. నేను వచ్చాక నన్ను చూచి అందరూ ముందు వ్రాసిన పేరు తొలగించి నా పేరు వ్రాయమన్నారు. వారిలో ఒక మెంబరు ద్వారా సాయినాధుడు గట్టిగాపలికారు. శుభ మా అంటూ వ్రాసి కొట్టెయ్యడమెందుకు? ఆయన పనిచేయనంటే గదా అని కమిటీలో సాధారణ సభ్యుడుగానే నిలిపారు. ఆ విధంగా స్మృతి మాత్ర ప్రసన్నుడైన సాయి నేటికీ మనం కోరినతక్షణం సలహానొసంగుచున్నారు. తలుపు తట్టు తెరవబడును అన్న క్రీస్తువలె పలుకుచున్నారు.

1975వ సం..లో ఆధ్యాత్మికంగా అభివృద్ధి కావాలని నేను సాయి చరిత్ర పారాయణ చేస్తున్నాను. సాయి! నేను ప్రతినిత్యం మీ చరిత్ర పారాయణ,



పూజ, సత్‌సంగం చేస్తున్నాను. మా పారాయణ మీరు వినుచున్నట్లు నిదర్శనమేమిటి? తమరొక్కసారి వచ్చి మా ఆతిథ్యం స్వీకరించి వెళ్ళండి" అని ప్రతి నిత్యం చెప్పుకొనే వాణ్ణి. ఒకరోజు ఉదయం 8 గంటలప్పుడొక యువకుడు కాకీనిక్కరు మాటి బనీను, తలగుడ్డ ధరించి మా ఇంటికొచ్చి "అన్నం పెడితే తిని పోవాలి" అనే ఒకే ఒక వాఖ్యం మాత్రం పలికి మా ఇంటి ముందున్న వేపచెట్టు క్రిందనున్న చిన్నబండపై కూర్చున్నాడు. రాత్రి బాబాకు నివేదించిన పులిహోరా కొద్దిగా పెడితే తిని ఇంకా కావాలన్నాడు. అన్నం వండుతున్నాము. కొంచమాగితే పెడతామని చెప్పడంతో దిక్కులు చూస్తూ కూర్చొనున్నాడు. పక్కింటి పిల్లలంతా పిచ్చోడొచ్చాడని ఆయన చుట్టూ మూగి ఉన్నారు. నేనప్పుడే విద్యానగర్ నుండి బస్సుదిగి వచ్చాను. వస్తూనే ఆ పిచ్చివానికి నమస్కరించి ఏం కావాలండి? అని అడిగాను, అన్నం కావాలని సైగ చేసాడు. నేనలా పిచ్చివానికి నమస్కరించి నందుకు నాకే విడ్డూరంగాతోచింది. అప్పుడే తయారై ఆవిర్లుపోయే అన్నం ఆకులో పెట్టి పచ్చడి మాత్రమే ఉంటే వడ్డించాను. నాలుగు ముద్దలు తిని బాధను వ్యక్తం చేస్తూ భంగిమలు చేస్తున్నాడు. పచ్చడితో తినలేకున్నాడని మజ్జిగ వేశాను. దాన్నాయన సరిగా కలుపుకోలేకుంటే నేనే కలిపియిచ్చాను. చాలా స్వల్పంగా తిని బాధగా మెలికలు తిరిగిపోతున్నాడు. గాజుగ్లాసుతో మంచినీళ్ళిచ్చాను. సగం నీరు త్రాగి గ్లాసు ఎడమచేతిలో పట్టుకొని కుడిచూపుడు వేలితో గ్లాసులోకి చూపుతున్నాడు. నీళ్ళలో నలకలున్నవేమోనని చూచాను. అలాంటివేమీ లేవు. కానీ ఆయన అలాగే చూపుతున్నారు. ఈ దఫా దగ్గరగా వెళ్ళి బాగావంగి లోటాలోకి చూచాను. ఆశ్చర్యం! ఆసమీపంలో ఐదు మీటర్ల దూరంలో ఆకుపచ్చ చీర ధరించి నిలుచొనియున్న మాతల్లిగారు ఆమె కిరువైపుల నున్న మా ఇద్దరు పిల్లల ప్రతిబింభాలు కెమరాలో ప్రతిబింబించినట్లు గుడ్డల రంగులతో సహా ఆ లోటాలోని నీళ్ళలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. కానీ ఆక్షణంలో

అది అద్భుతమైన సాయిలీలగా నాకు స్ఫురించకపోవడమే ఆశ్చర్యం. "మీ బొమ్మలు నీళ్ళలో కనబడుతున్నాయిలే అని మాత్రం అన్నాను. వెంటనే ఎనిమిది సంవత్సరాల మా కుమార్తె ఒక్క దూకున వచ్చి లోటాలోని మా తల్లిగారి బొమ్మ చూచి" ఏయ్ అవ్వబొమ్మ నీళ్ళల్లో వుంది. వచ్చుకోక భలేవుందే అని కేరింతలు పెట్టింది. వెంటనే ఆయన ఆ గ్లాసులోని నీళ్ళు త్రాగేశారు. ఇక అన్నంతినలేదు. నేనే అన్నాన్ని పార్శిల్‌చేసి ఆయన వద్దనున్న పింగాణీగిన్నెలో పెట్టి ఇచ్చాను. కానీ ఆయన ఆగిన్నెను ఆ అన్నపు పాకెట్టును తీసుకోకుండా వుంచుకోమని నాకిచ్చేశారు. తిరిగి మరలా వస్తారా అంటే వస్తానని సైగద్వారా తెల్పివెళ్ళారు. కానీ మరలా రాలేదు. వారు వెళ్ళిన అరగంటకు అలా నీళ్ళలో దూరపు వస్తువులు కనిపించటం అసంభవమని తోచింది. మరలా నేను అదే విధంగా గ్లాసులో నీళ్ళు పట్టుకొని మాతల్లిగారిని నిలబెట్టి చూస్తే కనిపిస్తేగదా? సూర్యుని కిరణాలు మారిపోయాయని తెల్లవారి అదే టైంలో చేసి చూచాను. రాలేదు. ఎందరో కాలేజీ లెక్చరర్లను అడిగాను. అది అసంభవమని వారూచెప్పారు.

"సాయినాధుడే ఆ రూపంలో వచ్చి మా ఆతిధ్యం స్వీకరించి ఆ రూపం తనదేనని మాకెరుక పరచేందుకే ఆ దివ్యలీల ప్రదర్శించారని" మాష్టరుగారు కూడా చెప్పడంతో మా ఆనందమునకు అవధులులేవు. వారు ప్రసాదించిన ఆ పింగాణ ప్లేటు వారి ప్రసాదంగా పూజలో వుంచుకున్నాము.

## మహనీయుల దర్శనం

సంపూర్ణ జ్ఞానులుగా శరీరస్ఫురణే లేకుండా నిరంతరం ఉండగల మహనీయుల దర్శనమెంతో దుర్లభము. శ్రీసాయినాధుని కృప వలన అట్టి మహనీయులైన శ్రీ పూండిస్వామి వారు చివటం అమ్మగార్లను దర్శించగలిగానంటే అది కేవలం సాయి దయేగానీ అన్యంగాదు.



నేను ప్రధమంగా శ్రీ పూండిస్వామివారిని దర్శించి ధ్యానం సరిగా కుదరదని విన్నవించాను. వారు నన్ను మరలా రమ్మన్నారు. నాకు తెలియకుండానే సరిగ్గా ఒక్క సంవత్సరం తర్వాత వారిని తిరిగి దర్శించడం జరిగింది. ఇప్పుడు గూడా నాకు ధ్యానం సరిగా కుదరేటట్టు చేయమని అర్థించాను. బాగుంటుంది పొమ్మన్నారు. ధ్యానానికి కూర్చున్నది మొదలు ఎప్పుడెప్పుడు వెళదామా అనే నా మనస్సు ఆనాటి నుండి గంటల తరబడి లేవాలనే బుద్ధిలేకుండా ఇంకా కొంతసేపు కూర్చుందామనే ఉబలాటంగా తయారైంది. అలాంటిది దివ్యసన్నిధి, ఆశీస్సుల ప్రభావం.

నేను చివటం అమ్మగారి దివ్యసన్నిధిలో గడిపింది రెండురోజులే అయినా ఆదివ్యస్మృతులు తలపునకు వచ్చినప్పుడల్లా గంటల తరబడి కమ్మని కలలతో కాలంకదలుతుంది.

నేను, టి.వి. సుబ్బమాంబగారు చివటం బయలుదేరి దోవలో జిల్లేళ్ళమూడి అమ్మదర్శనార్థం వెళ్ళాము. అమ్మ దర్శనార్థం చాలా పెద్దక్యూ వుంది. ఆ క్యూలో వెళ్ళితే మాకు తణుకు వెళ్ళేరైలు ఆనాటికందదు. మరునాడు మాత్రమే అందుతుంది. దిగాలుపడి ఒక ప్రక్కన నిలుచున్నాము. అమ్మ కూమారుడు వచ్చి మమ్ములనిద్దరినీ ప్రత్యేకంగా దర్శనానికి పంపాడు. దర్శనం చేసుకొని బయటికి వచ్చేసరికి స్టేషనుకు వెళ్ళే వ్యాను అప్పుడే వెళ్ళింది. ఇక రెండు మైళ్ళ నడక తప్పదని వస్తూవున్నాము. ఆశ్చర్యం వ్యాను ఊరిబయట ఆగివుంది. కానీ అప్పటికే క్రిక్కిరిసి వున్నారు. కానీ మేమెక్కాకనే వ్యాను కదిలింది. రైలందుతుందని సంతోషించాము కానీ బాపట్ల రైలు క్రాసింగ్ దగ్గర వ్యాన్ చెడిపోయింది. వ్యాను స్టేషన్ చేరేందుకు ఒక కిలోమీటరు పోవాలి ఇక రైలందే అవకాశం లేదనుకొన్నాము. ఆ క్రాసింగ్ నుండి అడ్డత్రోవన పోతే పదిబారలు దూరంలో రైలు నిలిచివుంది. పరుగున వెళ్ళి కదిలే రైల్లో కమ్మగా కూర్చున్నాము.

మరురోజు ఉదయం 5 గంటలకు నామ జపం చేసుకుంటూ అమ్మ కుటీరం చేరాము ఎలాంటి చప్పుడు చేయకుండా హాలులో కూర్చున్నాము. అమ్మ గదితలుపు మూసి వుంది. పది నిమిషాలకు అమ్మ రెండుసార్లు సాయిబాబా, సాయిబాబా అని చాలా బిగ్గరంగా పిలిచింది. ఉలిక్కి పడ్డాము. అమ్మ ఎప్పుడూ అలా సాం[illegible] చెప్పవని ఆ రెండు పిలుపులు మా ఇద్దరినీ పలుకరించడమని తర్వాత తెలిసింది.

ఐదు నిమిషాల్లో అమ్మ తలుపుతీసుకొని తటాలున బయటికొచ్చి వెంటనే మా ఇద్దరి మధ్యలో మమ్మానుకొని కూర్చుంది. మేము తీసుకెళ్ళిన కర్జూరం, అరటిపండ్లు అమ్మకిచ్చాము. ఆ రువాటేసి ప్రక్కనున్న విఘ్నేశ్వర విగ్రహానికి నివేదించి ఆరగించ నారంభించింది. ఒక్కొక్క కర్జూరపు కాయను కొద్దిగా కొరుక్కొని మాకందించ మొదలు పెట్టింది. ఆ మహా ప్రసాదాన్ని కొండంత సంబరంగా తింటున్నాము, అట్లాగే అమ్మ మేము తీసుకెళ్ళిన నైవేద్యాన్నీ కొరికి మాచేతే తినిపించింది. ఇంతలో హోటలు పిల్లవాడు ఎప్పుడు పసిగట్టాడో పెద్దపెద్ద ఇడ్లీలు మూడు ప్లేట్లు నిండా యర్రనికారం వేసుకొనితెచ్చాడు. మా ప్లేట్లలోనివే గాకుండా అమ్మ ప్లేటులోని ఇడ్లీలు కూడా కొద్దికొద్దిగా కొరికి తింటూ మిగిలిన ముక్కల్ని మాచేత కడుపార వద్దన్నంత వరకు తినిపించింది. రెండు గ్లాసుల కాఫీ ఒక్కొక్క గ్లాసుకే పోసి కొద్దిగా అమ్మత్రాగి మిగిలినవి మాచేత త్రాగించింది. అమ్మ స్వహస్తాలతో అందించిన ఆ విందును అనుభవించాలే గానీ వ్రాయనలవిగాదు.

మధ్యాహ్నం భోజనాలొచ్చాయి. అనేకమంది గ్రామస్తులు వారి వంటలను నైవేద్యాలుగా పంపారు. ప్రతివారి గిన్నెలోనూ భయంకరమైన ఎరుపు రంగులోవున్న ఆవకాయ తప్పనిసరైన పాకంగా వుంది. అమ్మ స్వహస్తాలతో కలిపి వారు రుచిచూస్తూ మాచేతుల్లోను, ఆకుల్లోనూ పెడుతూ ముక్కుమునగా తినబెట్టింది.



ఆవకాయ తింటే నాకు వెంటనే వంటేలు రావు. కానీ ఆరూపంలో సాయి ప్రసాదించే ప్రసాదాన్ని వద్దనడం దురదృష్టమని తినేశాను. కానీ ఎంతని తినగలము. రాయిలాంటి గడ్డపెరుగు ఆవకాయ కలిపి పెడుతుంది. ఇక తినలేక పొట్టచాలదని సైగచేశాను. కానీ మిగిలింది కుక్కకు పెట్టమని సైగచేసింది. అమ్మ ఉచ్ఛిష్టంతినే భాగ్యంగల ఆ కుక్క ఎంత అదృష్టం గలదో గదా! పూర్వపుణ్యమంటే అదేగదా! నిత్యం ఆ కుక్కలు అలాంటి మధుర పదార్ధాలనే తృప్తిగా తిని అమ్మ పాదాల దగ్గర కమ్మని ధ్యానముద్రలో కాలం గడుపుతాయి. మరి మన కుక్కలో? ఇంటికొక దెబ్బ వీధికొక దెబ్బ.

కాశీక్షేత్రంలో ఆవులు భక్తులు సమర్పించే చక్కెర పొంగళ్ళు, పండ్లూ ఆరగించి గంగాజలం త్రాగి గంగలో స్నానం చేసి విశ్వనాధుని పాదాలచెంత కాలం వెళ్ళబుచ్చుతాయి. మరి మన ఆవులకి త్రాగేందుకే నీరు దొరకదు. గడ్డి సంగతి చేసవిలో చెప్పనక్కరలేదు.

షిరిడీ క్షేత్రంలో సాయి సంస్థానంలో పుట్టిన ఆవుల ఆహారమేమిటో తెలుసా? నిత్యం సాయినాధుని కంఠము నలంకరించి తీసిన పుష్పమాలలు మాత్రమే. ప్రతినిత్యం ఆ క్షేత్రానికొచ్చే ఒక్కలారీ పూలు సాయి నాధునికే సమర్పిస్తారు. ఆవులన్నీ ఆ పూవులే ఆరగిస్తాయి. పూర్వపుణ్యమంటే అలాంటిది. అది చూసైనా దైవకార్యాలకు సహకరించడం మానవులు నేర్చుకోవాలినుమా!

అలాంటి ఆవకాయ తింటే నాకు వళ్ళంతా గడ్డలు లేవడం, వంటేలు రాకపోవడం ఖాయం. కానీ అలాంటిదేమీ జరుగలేదు. సరికదా ఒక్కసారి విరోచనం మాత్రమైంది. అదే అవధూత మహిమ.

అమ్మ దగ్గర కమ్మగా మెక్కడం తప్ప వారి సర్వజ్ఞత్వం నాకేమీ అనుభవం కాలేదు గదా. అందుకని సుబ్బమాంబగారి కొకటి నాకొకటి కలకండ పొట్లాలు

తెచ్చాను. వాటి కాగితాలను గుర్తుపెట్టుకొని సుబ్బమాంబ గారి పోట్లాం అమ్మ ప్రసాదంగా ఆమెకివ్వాలనీ నా పొట్లాం మాత్రం నాకివ్వకుండా అంతా పంచెయ్యాలని ఆమె సర్వజ్ఞత్వానికి పరీక్ష పెట్టాను. చిత్రం అమ్మ ఖచ్చితంగా అక్షరాలా అలానే చేసింది. అమ్మ అనుమతి పొంది తణుకు వెళ్ళి రాత్రి పదిగంటలకు కుటీరం చేరాను. ఆ కుగ్రామం ఎంతో గంభీరమైన నిశ్శబ్దవాతావరణంలో మునిగివుంది. అమ్మను లేపడం ఇష్టంలేక ఎలాంటి చడీచప్పుడూ లేకుండా బయట అరుగుమీద పడుకున్నాను. మరుక్షణంలో అమ్మ తలుపు తీసుకొనివచ్చి లోపలికిరమ్మని ఆహ్వానించింది. వారి సర్వసాక్షిత్వం అనుభవమైంది. లోపలికి వెళ్ళి నట్టింట వున్న అన్నము, విస్తర, మంచినీళ్ళు, పీట చూచి నాపై నాకే అసహ్య మేసింది. అవన్నీ పెట్టుకొని అమ్మ నాకోసం ఎదురుచూస్తుంది. కన్న తల్లికంటే మించిన ఆ ప్రేమ మూర్తి ఆతిథ్యానికి మంత్ర ముగ్ధుడనయ్యాను. అంత రాత్రిలో గూడా మధ్యాహ్నం లాగానే తినబెట్టిందా చల్లని తల్లి. తమ గృహకృత్యాలన్నీ పూర్తి చేసుకొని కొందరు తల్లులు అమ్మ సేవ కొరకు వచ్చారు. వారు అమ్మను వెన్నెలలో కూర్చొబెట్టి ఆమె వంటికి నూనె మర్దిస్తున్నారు. నేను దూరంగా నిలుచొని వారి పాదాలకై నా నూనె రాసే భాగ్యం కలిగితే బాగుండును గదా అని అనుకొనుచున్నాను. వెంటనే ఆ సర్వజ్ఞమూర్తి నన్ను పిలిపించి నా తనివితీరా వారి శరీరానికి నూనె మర్దించుకుంది. నా ఆనందానికి అవధులు లేవు. అమ్మ కృప అపారముగాదా!

మరురోజు తిరుగు ప్రయాణం భరించరాని ఆ ఎడబాటు తప్పదాయె. అమ్మ మాష్టరు గారికి, మా యింటికి వేరు వేరుగా దండిగా కలకండ, కర్జూరం, బెల్లం, ప్రసాదం ఇచ్చారు. అమ్మకు పాదాభివందనం చేశాను. అంతే ఇక నా శరీరం నా ఆధీనంలో లేదు. ఆమె ఒడిలో తలబెట్టి చిన్న పిల్లవానివలె రోధించసాగాను. ఇక మరలా అమ్మ దర్శనం లభిస్తుందా అన్న ఒక్క తలంపే



తళుక్కున మెరిసింది. అమ్మ ప్రేమగా నా వీపు తవుడుతూ తలనిమురుతూ ఉంటే అలాగే అమ్మ ఒడిలో వుండిపోవాలనిపిస్తుంది. కానీ వెళ్ళక తప్పదు. నా హృదయవేదన నెరిగిన అమ్మకళ్ళలో గూడా బాధ అలుముకుంది. నిండుగా ఆశీర్వదిస్తూ తల ఊపి చేతులాడిస్తూ వెళ్ళిరమ్మని అంత దూరం వెళ్ళిందాకా చూస్తూ నిలుచుండి పోయింది. నేను మాత్రం పాలు త్రాగే సమయంలో తల్లి నుండి వేరుచేయబడిన లేగదూడవలె బరువైన హృదయంతో ఊడుపుకాళ్ళతో ఆ పుణ్యభూమి వదలక తప్పలేదు.

అమ్మ చాటుకు పోయినా జీవితాంతం నాకీ మధురానుభూతిని మాత్రం శాశ్వతంగా నా హృదయానికి హత్తి అక్కడే దాగివుందా జగత్‌జనని. వచ్చిన ప్రతి ఒక్కరికీ అలాంటి దివ్యానుభూతులిచ్చిన అమ్మే-నిజమైన అమ్మ-మిగిలిన తల్లులందరూ ఋణాను బంధం కొద్ది రాగద్వేషాలు పంచుకోవచ్చిన బాకీదారులే. అమ్మ ఇచ్చిన అనుభూతే నా అసలైన ఆస్తి.

స్మృతిమాత్ర ప్రసన్నుడుగా శ్రీ సాయినాధుడు ఎంతటి కరుణామయుడో ఊహించి మాటలతో చెప్పడమెవ్వరి తరము కాదు. కర్నూలులో వేంచేసియున్న శ్రీ కంచి పెద్దస్వామి వారి దర్శనార్థం వెళ్ళాను. నేను వెళ్ళేసరికి ఆనాటికి శ్రీ స్వామివారి దర్శనం అయిపోయింది. వారు తన గదిలోపలికి వెళ్ళి తలుపేసుకొనియున్నారు. భక్తులంతా హాలులో జరిగే పూజదగ్గర వున్నారు. అక్కడున్న సేవకులు ఇక స్వామి దర్శనం రేపేనని ఖండితంగా చెప్పారు. రేపటి వరకు వుండే వ్యవధి, పైకం నాకు లేవు "సాయినాధా నన్నెందుకిలా నిరాశపాలు జేశారు. వారి దర్శనం లేకుండానే వెళ్ళిపోవాలా? ఇది నా ప్రారబ్ధంలో ఒక భాగమా, మరి తమరిదయ సంగతేమిటి" అని అనుకుంటూ దిక్కుతోచక స్వామివారి గదిద్వారం ముందు కూర్చొని సాయినామం స్మరిస్తున్నాను. ఇరవై నిమిషాలు గడిచాయి. దబాలున రేకు తలుపు తెరుచుకొని శ్రీ స్వామివారు

వాకిట్లోకొచ్చి కూర్చున్నారు. నేను వెంటనే లేచి వారికి పాదాభివందనం చేసి సమీపంలో కూర్చున్నాను. అప్పటున్న సేవకులు స్వామివారు బయటకొచ్చారని ఒకరికొకరు చెప్పుకొని పదిమంది అప్పటికి చేరారు. కానీ నన్ను మాత్రం లేచి వెళ్ళమనలేదు. షుమారు ఇరవై నిమిషాలపాటు ఆవిధంగా నాకు ప్రత్యేక దర్శనం ప్రసాదించి తిరిగి లోపలికెళ్ళి తలుపేసుకున్నారు స్వామి. శ్రీ సాయినాధుని కృపను వర్ణించడం నాలాంటి వానికి ఎన్ని జన్మలకైనా సాధ్యమా!

"నా భక్తుని సర్వబాధ్యతలు నావి" అని షిర్డీసాయి నాధుడు మనకిచ్చిన వాగ్దానాన్ని చిత్రంగా నెవేర్చుతారు.

ప్రస్తుత నా పరిస్థితులలో అందరూ దర్శించే అవధూత రామిరెడ్డి తాతగారిని (కర్నూలు) నాంపల్లి పోలీస్ స్టేషనులో వేంచేసియున్న అవధూత గారిని గానీ దర్శించే అవకాశం ఏమాత్రమూలేదు. మనసులో ఉబలాటమున్నా కార్య రూపం దాల్చే అవకాశాలు సున్న.

1986 జూన్ నెలలో మాకొమార్తె యొక్క ఉద్యోగ ప్రయత్నమునకు హైదరాబాద్ వెళ్ళాను. అనుకున్న విధంగా ఏదీ జరుగలేదు. కావలసిన వ్యక్తులు లేరు. నాలుగురోజులు వృధాగా కూర్చున్నాను. ఈ కాలాన్ని సద్వినియోగం చేయదలచి నాంపల్లి స్టేషన్ అవధూతగారి సన్నిధికి వెళ్ళాను. ఆ మహనీయునకు, కేవలం వచ్చి లౌకికులమైన మనకు ఆకారంలో బేధమేముంది? అలాంటప్పుడు వారు సాయి స్వరూపులని సిద్ధపురుషులని నాకు నమ్మకం కల్గేదెలా? "స్వామి తమరు సిద్ధిపురుషులని, అందరు మహాత్ముల రూపాలలో ఆ దత్త స్వామియే లభిస్తారని నమ్ముతున్నాం గదా? మరి మీరు సిద్ధిపురుషులైతే ఒక్క అరగంటలోపల ఈ మహానగర్‌లో నివసించే మా మిత్రుడు ఆనంద వెంకటేశ్వర్లును నేను కలవాలి. ఎలా కలుపుతావో నీదయ. అలా కలువలేకపోతే ఇక మిమ్ము దర్శించనక్కరలేదని



భావిస్తాను అని మనసులో నమస్కరించుకొని కూర్చున్నాను ఎవరైనా కాస్త చదువుకున్నవాళ్ళు స్వామి దర్శనార్థం వస్తే మీకు భరద్వాజగారు తెలుసా! ఆనంద వెంకటేశ్వర్లు తెలుసా? అని అడుగుతున్నాను. 20 నిమిషాలు గడిచాయి నలుగుర్ని విచారిస్తే తెలియదన్నారు. అరగంట అయిపోయింది. ఇదే చివరి విచారణ. ఒక యువకుడు వచ్చి స్వామికి నమస్కరిస్తుంటే ఆనంద వెంకటేశ్వర్లు గారిని గూర్చి అడిగాను. ఇక్కడే వున్నాడు చూపిస్తాను రండి అని ఆ ప్రక్కనే వున్న ఆఫీసులో నా మిత్రుని చూపాడు. మీరిప్పుడు స్వామినెందుకు దర్శించారని ఆ చూపిన వ్యక్తిని నేనడిగితే" ఆఫీసు నుండి ఇంటికి వెళ్ళేందుకు బస్‌స్టాప్‌కు వెళ్ళాను. కానీ రేపు మరలా శ్రీ స్వామి వారిని దర్శించే అవకాశం వస్తుందో లేదో ఈ రోజే దర్శించాలని తీవ్రంగా అనిపించి తిరిగి వెనక్కొచ్చాను అని చెప్పారు. శ్రీ స్వామి సిద్ధపురుషుడేనని తెలిపే నిదర్శనం అనుగ్రహించారు. అది మొదలు 2 రోజులు రోజులో ఎక్కువ కాలం స్వామి సన్నిధిలో గడిపి నాశక్తి కొద్దీ వారికి బిక్ష సమర్పించ గల్గాను.

ఒకరోజు మటన్ బిరియాని తెచ్చి స్వామి ముందు పెట్టాను. వారు ధ్యానంలో ఉన్నారు. నేను అక్కడే కూర్చొని యున్నాను. ఒక్క క్షణంలో నన్ను ఏమార్చి ఒక మేకవచ్చి ఆ పొట్లానికి రంధ్రంచేసి తింటూంది, ఇక దాన్ని నేను ఏమీ అనలేదు. వెంటనే ఆమేక వెళ్ళిపోయింది. ఇంకా కొంత బిరియాని ఆ పొట్లములో ఉంది. ఒక పది నిమిషాలయ్యాక స్వామివారు ఎంతో ఆప్యాయంగా ఆ పొట్లాము విప్పి ఒక్క మెతుకు కిందపోకుండా అంతా భోంచేశారు. ఎక్కడెక్కడో మూతిపెట్టి ఆ అపరిశుభ్రమైన మూతిని ఆ బిరియాని పొట్లంలో పెట్టినప్పటికి ఆ మహనీయునకు సర్వసమత్వం సహజ సిద్ధమయింది గనుక దాన్ని తినగల్గాడు. అది వారి నిజస్థితి అని నాకు ఎరుక పరిచారు.

వీరిని గురించి నాకు తెలిసింది వ్రాయాలంటే ఇక నాలుగు స్టాపులు చాలవు. నా పని హైదరాబాదులో కాలేదు. ఇంకొక వారం ఉన్నా అవుతుందని నమ్మకం లేదు. "సాయి! నాకు మంచిది కానిదేదీ తమరు నాకు చేయరు. ఇప్పుడు ఈ పని కొరకు ఇంకా ఉండమంటారా! వెళ్ళమంటారా? మీరు ఉండమంటే ఉంటాను. నాకు పని అయినా కాకపోయినా చింతలేదు. మీ ఆజ్ఞ.నాకు శిరోధార్యము అనిటాస్ వేశాను. ఉండనక్కరలేదని వచ్చింది. వెంటనే ఈ ట్రిప్పు సఫలం చేసుకోవాలని మాణక్యనగర్ వెళ్ళి ఆ మహనీయుని సమాధి దర్శించి ఒక రాత్రి అచ్చట నిద్రచేసి తరువాత రోజు నేరుగా నెల్లూరుకు కర్నూలు మీదుగా రావాలని బస్సు ఎక్కి రాత్రి 12 గం.లకు కర్నూలు చేరాను. రాత్రి పడుకునేందుకు లాడ్జింగుకు రిక్షా అడిగితే 6 రూ.. చెప్పాడు. టౌన్ బస్సులో పోదామని ఉంటే రెండుమార్లు టౌన్‌బస్సు మిస్ చేసుకున్నాను. ఏ ఖర్చు లేకుండా బస్‌స్టాండులోనే పరుచుకొని ఘాడంగా నిద్రపోయాను. ఉదయాన్నే లేచి రామిరెడ్డి తాతగారి దర్శనార్ధం వెళ్ళాలి. దయల్ చరణ్ గారి వద్దకు వెళ్ళి వారిద్వారా వెళ్ళమన్నారు మాష్టరుగారు. కానీ నావలన వారికి ఇబ్బంది కల్గించడం ఇష్టం లేక విచారించి బస్టాండు నుండి నేరుగా 1 మైలు నడచి కల్లూరులోని స్వామి సన్నిధి చేరాను.

అప్పుడే నిద్రలేచి మంచంలో దిగంబరంగా కూర్చొని యున్నారు. చాలా గంభీరంగా ఆ నల్లని ఆకృతి దానికి తగినట్లు విరబోసుకున్న నల్లని శిరోజాలు పెద్దకనుగుడ్లు చాలా గంభీరంగా ఉన్నారు. సాయిని స్మరిస్తూ పూలమాల వేయబోతే వద్దు అంటూ చేయి అడ్డం పెట్టారు. నా పారవశ్యంలో నేను పూలమాల వేశాను. ఇక అదే ముద్రలో (వద్దూ అంటూ చెయ్యెత్తి అరచెయ్యి చూపిస్తూఉన్న ముద్రలో) చాలా సేపు కన్నార్పక ఉండిపోయారు. నేను కళ్ళుమూసి ధ్యానస్తుడనయ్యాను. కాఫీ త్రాగి బట్టలు ధరించి బయటకు వెళ్ళాలని బయలు దేరారు. నాకు కాఫీ ఇప్పించారు. స్వామి వారు త్రాగిన లోటాలోనే పోసుకొని త్రాగాను.



వారు బయటకు వెళ్ళుతుంటే వెంబడించాను. నీపు ఇంటికి వెళ్ళు ఆయన నీకు ఇక చిక్కడు అని వారి తల్లిగారు చెప్పారు. కానీ నేను సాయి నామాన్ని స్మరిస్తూ రూపాన్ని ధారణ చేస్తూ వదలకుండా వారు వెళ్ళే దిక్కుగా చూస్తూ కళ్ళు మూసాను. నేను కళ్ళుమూసిన క్షణంలో స్వామి బొమ్మలాగా నిలబడి పోయారు. ఐదు నిమిషాల తర్వాత కళ్ళు తెరచి చూస్తే స్వామి అచ్చటనే నిలబడి ఉండడం నాకానందం కల్గించింది. ఇక వారిని నిలపాలంటే ఇదే మార్గమని నాశక్తంతా కేంద్రీకరించి మానసికంగా రూపధారణ నామస్మరణ చేస్తూ "ఇంతదూరం వస్తే మీసన్నిధి లేకుండాచేస్తారా! సాయీ మీదయ" అని చెప్పుకుంటూ నిలుచున్నాను. స్వామి వెనుదిరిగి ఇంటికి వచ్చి మంచంలో కూర్చున్నారు. నేను క్రింద కూర్చొని కళ్ళు మూసుకొని స్మరణ మొదలు పెట్టాను. వారు ధ్యానముద్రలో మౌనం వహించారు. వాళ్ళ తల్లిగారు స్వామిని గూర్చి ఏమేమో చెపుతుంది. స్వామివారు ఆమెను "నీ యక్క నీ నోరుముయ్" అని రెండు మార్లు గదమాయించారు. పాపమామె "నేనేమి అబద్దం చెప్పానటరా? అట్లా అంటావేమి" అని అంటూనే స్వామి వారిని గూర్చి కొన్ని విషయాలు చెప్పింది. నేను ఒక చెవితో వింటూ ఊ కొడుతూ ఒకవైపు నామ స్మరణచేస్తూ కళ్ళుమూసుకొని స్వామిని మనసుతో గట్టిగా పట్టుకోవాలని ప్రయత్నిస్తున్నాను. ఈ దివ్యసన్నిధిలో కాల గమనం తెలియలేదు. ఉ.. 6 గం..లకు వచ్చిన వాడిని 11 గం..ల వరకు అలాగే గడచిపోయింది. సెలవు లేనందున తప్పక డ్యూటీకి వెళ్ళాలి. అయినా స్వామిని వదలలేకున్నాను. స్వామివారు మరలా ఊరిబయటకు కదిలారు. నేను అంతకుముందు ఇంటకిపొయ్యేందుకు శెలవు అడిగితే మౌనం వహించారు. వాళ్ళమ్మ మాత్రం "నీలాగ ఆయనకు పెళ్ళాం పిల్లలు లేరా ఏమిటి ఆయనకు" పోయిరా అన్నా అనిచెప్పరా" అని రెండుమూడుమార్లు చెప్పినా స్వామి ఆమెను మాట్లాడవద్దన్నారేగానీ నాకు శెలవు ఇవ్వలేదు. నేను వారిని

ఊరి వెలుపల వరకు వెంబడించాను. ఉన్నట్టుండి "టైం అయింది పోయిరానా" అని వెనక్కు తిరిగారు. వారికి నమస్కరించి వెనక్కు వస్తుంటే స్వామివారు కూడా నా వెంబడే తిరిగి ఇంటికి వచ్చేశారు. వారు నగం త్రాగిన సిగరెట్టిచ్చి "త్రాగన్నా" అన్నారు. నాకు అలవాటు లేని పొగ ఘాటుగిట్టదని ఆలోచిస్తుంటే "వాళ్ళమ్మ, త్రాగునాయన నీ అదృష్టం బాగుంది నిన్ను వదలడంలేదు. కొందరికి కావాలన్నా ఇవ్వడు త్రాగు" అని ప్రోత్సహించింది. దాన్ని చాలా కష్టం మీద త్రాగాను. మరలా ఇంకొకటి ఇచ్చి త్రాగమన్నారు. సరే మహా ప్రసాదం అని ఎలాగో త్రాగేశాను. వారికి జొన్నరొట్టెలు కూర పెట్టితే అందులో కొంత వారుతిని నాకు ప్రసాదమిచ్చారు. నేను ఉప్పుతినకూడదని చెప్పితే ఉప్పులేని రొట్టెలు తెప్పించి వాటిని స్వామి కొంచెంతిని మిగిలింది నాకు ప్రసాదించారు. ఇక వెళ్ళి రమ్మని ఆశీర్వదించారు. నేను బస్టాండు వెళ్ళే వరికి సరగ్గా బస్సు కదలబోతుంది. ఎక్కి కూర్చొని ఆనందంగా ఇల్లు చేరాను.

అన్నిటికంటే చిత్రమైన అనుభూతి ఏమంటే 5 గంటల కాలం నేను వారిసన్నిధిలో ఐదు నిమిషాలలాగా గడపేటట్లు చేసిన స్వామి సన్నిధి ప్రభావం నన్నెంతగానో అలరింపచేసింది.

ఇంటికి వచ్చింది మొదలు ఎవరైనా 75రూ. అప్పిస్తే మరొక్కసారి తాతగార్ని దర్శించాలని ఉబలాటపడేవాణ్ణి. పైకం చిక్కినా శెలవు దొరకదు. ఆగస్టులో శ్రీ వెంకయ్య స్వామివారి ఆరాధన పనుల్లో తీరకలేదు. నా కోరికను మన్నించేందుకే కాబోలు శ్రీ తాతగారు ఆరాధనరోజు స్వయంగా గొలగమూడి విచ్చేసి మా గృహాన్ని వారి దివ్యసన్నిధితో కొంత కాలం పావనం చేసి, నా తీరని కోరికను తీరుస్తూ వారి దర్శనం ప్రసాదించారు. మన పవిత్రమైన కోరికలను శ్రీ సాయినాధుడే మనకవసరమని వారికి తోచినప్పుడు వాటిని తన చిత్రమైన రీతిని నెరవేరుస్తాడనడానికి పై విధంగా నాకు లభించిన మహాత్ముల దర్శనమే



ఆధారము. ఇదే విధంగా భగవాన్ వెంకయ్యస్వామి వారి దర్శన ఆశీస్సులు లభించాయంటే అదంతా సాయి కరుణ. కరుణాసాగరుడైన ఆ తండ్రి ఋణం విధంగానూ తీర్చుకోలేను. ఇట్టి మహాత్ముల దర్శన స్పర్శన భాగ్యానికి గానీ సాయి అనే కల్పవృక్షము నీడకు చేరేందుకుగాని మూలకారకులు పూజ్యపాదాలు ఆచార్య శ్రీ భరద్వాజగారు వారికి మొదట ఋణం తీర్చుకోవాలి!

## కలిచేడులో సాయిసత్ సంగ చరిత్ర

నెల్లూరుజిల్లా, కలిచేడు చిన్న కుగ్రామం, మైకాగనిలో పనిచేసుకొని జీవయాత్ర సాగించేందుకు అనేక ప్రాంతాలనుండి వచ్చి చేరిన కష్టజీవులే అందరూ. ఆ చిన్న గ్రామంలో దైవ చింతనగల వారిలో చెప్పుకోదగ్గవాడు శ్రీ టి.వి. శేషగిరిరావు టీచర్. ఎంతటి పని వత్తిడిలో కూడా నిత్య దేవతారాధన, అనుష్టానము చేసి దేవునకు నివేదించనిదే భోంచేసేవారు కారు. వీరి భార్య సుబ్బమాంబగారికి 1975లో తలకట్టుగల కఫ్నీ దారియైన వృద్దుడు స్వప్నంలో కనబడి మీయింటికొస్తున్నాను. నాకు తినేందుకేమి పెడతారని అడిగారు. ఆ వృద్దుడు సాయినాధుడని ఆమెకు తెలియదు. "మా పిల్లలకే తినేందుకేమీ లేదే మీకేమి పెట్టగలనండీ" అందామె "ఏదుంటే అదేపెట్టు" అన్నారు స్వామి. మూడవనాడు పూజ్యశ్రీ ఆచార్య భరద్వాజగారి సత్సంఘ సభ్యుడు కలిచేడు నివాసి చిరంజీవి అచ్చి రమణయ్య (సర్వేయర్) శేషగిరిరావు గారింటికి వచ్చి శ్రీ సాయిని గురించి వారికి చెప్పి ఆచార్యుల వారి ఆజ్ఞమేరకు మేము సాయినాధుని పటం మీయింటిలో పెట్టుకొని ప్రతి గురువారం భజన చేసుకుంటామని అర్థించాడు. దైవచింతనగల ఆ దంపతులు సంతోషంగా అంగీకరించారు. సాయి నాధుని పటం వారింటికొచ్చాక సాయి విగ్రహము, సాయిఫోటో వారింట్లోచాలా కాలంగా బూజు పట్టియున్నవని తెలుసుకొని వాటిని తుడిచి పూజించసాగారు. సాయిని గురించి తెలియని కారణంగానే ఇన్నేళ్ళూ పూజించక అశ్రద్ధ చేసారు. అది మొదలు

మూడు సంవత్సరములు నిరంతరాయంగా సత్‌సంఘాలు, పారాయణలు అఖండనామ యజ్ఞాలు వారి గృహంలోనే జరుగసాగాయి. అప్పుడే ఒక గురుపూర్ణిమకు అచ్చట జరుగు నామజపయజ్ఞానికి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారు వచ్చి ఆశీర్వదించేటట్టు చేయమని సాయినాధుని ప్రార్థించాము. అంతకుముందు ఎన్నిసార్లు ఆహ్వానించినా "తరువాత చూస్తాములే" అని వాయిదాలు వేసిన శ్రీ స్వామి, ఆనాడు వచ్చి భజనబృందాన్ని ఆశీర్వదించి మేము సమర్పించిన పాయసం స్వీకరించి వెళ్ళారు.

కలిచేడులో శ్రీ టి.వి. శేషగిరరావుగారింట్లో సత్‌సంగం జరుపుకుంటున్న రోజులవి. ఒక గురువారం సత్ సంగంలో ఐదు వత్తులు వెలిగించి హారతివ్వాలని హారతి పళ్ళెం సిద్ధంచేసి ఉంచింది రావుగారి భార్య సుబ్బమాంబ. సత్‌సంగం సభ్యులందరూ వెళ్ళిపోయాక ఐదు వత్తుల హారతి వెలిగించలేదని గమనించి "అయ్యో మరిచిపోయిందే అని అనుకొని నేను కూడా ఇంటకి వెళ్ళిపాయాను. నేను వెళ్ళాక సుబ్బమాంబగారు కూడా హారతి వెలిగించని విషయం గమనించి బాధపడుతూ బాబా కెదురుగుండా కూర్చుని ఉంది. కొంతసేపయ్యాక ఆ హారతి పళ్ళెంలోని వత్తులు వెలుగుచుండడం చూచి దిగ్భ్రాంతి చెంది ఆ విషయం చెప్పేందుకు ఆత్రుతగా మా ఇంటికి వచ్చింది. ఎవరూ వెలిగించకుండా జ్యోతులు వాటంతటవే వెలగడం బాబా కృపకు చిహ్నమని అందరం ఆనందించాము. అలా వెలుగుటకు కారణం మూడవనాడు తెలిసింది."

వీరి కుమారుడు హైదరాబాదులో వుంటున్నాడు. ఇరవై సంవత్సరముల వయస్సులోనే జీవితంలో కష్టాలకోర్చుకోలేక ఆత్మహత్య చేసుకోదలచాడు. హైదరాబాదురోడ్డు కొన్ని చోట్ల పర్వతాలెక్కి దిగినట్లుగా వుంటాయి. దిగువరోడ్డున సైకిల్ స్టాండు వేసి నట్టనడిరోడ్డులో పెట్టి దానిపై ఎక్కికూర్చున్నాడు. రోడ్డు ఎక్కివచ్చే వాహనాలకు తాను కనిపించడు. ఒకవేళ బ్రేకు వేసినాగానీ ఆ వాల్యులో



లారీలు నిలచే ప్రసక్తేలేదు. తప్పక వచ్చి ఏదో ఒక వాహనం గుద్దేస్తే చనిపోవాలని నిర్ణయించుకున్నాడు. అనుకున్నట్లుగానే లారీవచ్చి గుద్దేసింది. సైకిల్ పైన కూర్చొనియున్న కుర్రవాడు మాత్రం ఏ దెబ్బతగలకుండా అంతదూరములో పడిపోయాడు సైకిల్ మాత్రం రూపురేఖలు లేకుండా పోయింది. సైకిల్ ఎలా పాడైంది ఎంతకూ వివరించకపోవడంతో వాళ్ళ మామగారు వెంటనే రావలసిందిగా సుబ్బమాంబగారికి టెలిగ్రాం యిచ్చారు. ఈమె వెళ్ళి ఏకాంతంగా కుమారుని దుస్థితిని గూర్చి విచారిస్తే ఈ వివరాలన్నీ వివరించాడు.

సాయి నాధుని పూజిస్తూ, వారి చరిత్ర పారాయణచేస్తూ వారి సూక్తులను ఆచరిస్తూ వుంటే మనం ఏమారియున్న సమయంలో కూడా మన భాధ్యతలన్నీ బాబా స్వీకరించి మన వారినందరినీ గూడా ఎలా రక్షిస్తారో ఈ లీలద్వారా తెలుస్తుంది. ఆ విధంగా దీపారాధనలోని వత్తులు వెలిగించడం ద్వారా తానే ఆ పిల్లవానిని రక్షించానని బాబా ఆమె కెరుక పరిచి మా అందరి భక్తిశ్రద్ధలూ దృఢతరం చేశాడు. సరిగ్గా ఇచ్చట వత్తులు వెలిగిన టైంలోనే అచ్చట ఆప్రమాదం నుండి ఆ కుర్రవాడు రక్షించబడడమే మహాద్భుతం.

ఆ తర్వాత శేషగిరిరావుగారు రిటైరై కాపురం హైదరాబాద్ వెళ్ళారు. అది మొదలు సాయినాధుని పటాన్ని ఆ గ్రామంలోని రామాలయం లో ఉంచి ప్రతినిత్యం సత్సంగము ప్రతి గురువారము సత్సంగము భజన చేసుకునేటట్లు సాయి అనుగ్రహించారు.

ఈ సత్ సంగాన్ని గురించి ఒక్కమాట చెప్పవలసి ఉంది. 1975 సం..లో మాష్టరుగారితో పరిచయమేర్పడ్డాక నేను ప్రతి గురువారం గానీ ఆదివారంగానీ మాష్టరుగారి దర్శనార్థం విద్యానగర్ వెళ్ళేవాడిని. ఎప్పుడు వెళ్ళినాగానీ వారు నన్ను రెండు పనులుచేయమని ప్రేమతో చెప్పేవారు. 1. భగవాన్ శ్రీ వెంకయ్యస్వామివారిని దర్శించమని 2. దేవాలయంలో కూర్చుని ప్రతినిత్యం

సాయిచరిత్ర చదవమని. కానీ ఈ రెండూ నేను చేసేవాణ్ణికాదు. స్వామి వారిని నేను ప్రతినిత్యం మా గ్రామంలో పర్యటిస్తుంటే చూస్తూనే ఉంటాను గదా. వారికి పాదాభివందనం చేయాలనిపించదే ఏమి చేయను. ఆయన వేషంచూస్తే దేవుడని ఎలా అనుకోగలం. 2. దేవాలయంలో సాయి చరిత్ర చదివితే అనేకమంది అనేక అడ్డ ప్రశ్నలు వేస్తారు. వాటికి సమాధానం చెప్పలేక తగాదాలు వస్తాయి అని నా భయం. వీటి రెంటికి మాష్టరుగారు పరిష్కారమార్గాలు చెప్పారు. 1. స్వామివారు భూమిపై అవతరించిన దైవమని నిరూపించేందుకు తగువిధంగా పరీక్షించి నీకు నిదర్శనమిస్తేనే వారికి పాదాభివందనంచేయ్ అన్నాడు. 2. ఎవరేమి ప్రశ్నించినా వారి ప్రశ్నలకు సమాధానం సాయిలీలామృతములో నున్నదని ఆ గ్రంథం ఆమూలాగ్రం చదివితే ఆ ప్రశ్నకు సమాధానం లభిస్తుందని చెప్పు ఇక వారితో నీవు మాట్లాడవద్దు అన్నారు. స్వామివారు భూమిమీద అవతరించిన దైవమని నాకు నిదర్శనాపూర్వకంగా నిరూపించారు. అది మొదలు వారిని సేవిస్తూ ప్రస్తుతం వారి ఆజ్ఞమేరకు గొలగమూడిలో వారి సమాధిచెంతనే కాపురముంటున్నాను. స్వామి వారితో నా అనుభవాలు అవధూతలీల అనే గ్రంథంలో చూడగలరు.

మాష్టరుగారి ఆజ్ఞ మేరకు 1985 సం.. వరకు కలిచేడు రామాలయంలో ప్రతినిత్యం సత్‌సంఘం చేస్తూఉండే వాళ్ళము. ఈ సత్‌సంగ ఫలితమే సాయినాధుడు ఆ గ్రామంలో అనేక మందికి భౌతిక దర్శనాలివ్వడం, ఆశవదులుకొన్న రోగులకు ఆరోగ్యం ప్రసాదించడం జరిగింది. అచ్చి రమణయ్య (శీతారాం సర్వేయర్) గారి తోటలో విప్పేదానికి వీలులేకుండా కట్టి ఉన్న గేటు తడిక తీసుకొని వచ్చి బావి దగ్గర, తోటలోను వెన్నెల రాత్రి తలకట్టు కఫ్నీ ధరించిన వృద్ధుడు తిరుగుచున్నారు. దొంగ వచ్చాడని, పట్టుకోవాలని కాపలాకాసే యానాదులు తరుముకున్నా, వాళ్ళను ఆ తోటంతా పరుగులు పెట్టించి



అదృశ్యమైనారు. ఆ వచ్చిన వ్యక్తి దొంగ కాదని అది దెయ్యమని వారా తోటలో నుండి వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయం విన్న రమణయ్య వారు వర్ణించిన గుర్తులను బట్టి వారు నా కులదైవం సాయినాధుడు. ఆయన దయ్యంగాదు మీ అదృష్టం వలన మీకు దర్శనమిచ్చాడు, అని చెప్పినా వాళ్ళు నమ్మలేదు. సరికదా ఒకవారం తరువాత ఆ యానాదుల వారింటిలో ఏదో కార్యం జరిగితే చుట్టాలంతా వచ్చియున్నారు. మరలా వెన్నెల రాత్రి అదే విధంగా వచ్చారు సాయి.

మొదటి పర్యాయం చూచిన వాళ్ళు భయపడ్డారు. కానీ క్రొత్తవాళ్ళు ఇంత స్పష్టంగా కనబడుతుంటే మనిషిగాక దయ్యమని ఎలా అనుకోవడం. పట్టుకొని తీరాలి ఈ దొంగనని మరలా అందరూ కలసికట్టుగా తరుముకున్నారు. మరలా కూడా తోటంతా పరుగులు దీయించి అదృశ్యమైనారు. వారు తెల్లవారి ఆ తోట వదలి వెళ్ళిపోయేందుకు సిద్ధమైనారు. రమణయ్య ఎంతోదూరం చెప్పాక సోదెకు పోతాము అక్కడ దేవుడని చెపితే నమ్ముతామన్నారు యానాదులు. అక్కడ కూడా వెంటనే సాయి పలికారు. నేను దయ్యాన్నికాను దేవుణ్ణి. నేను వచ్చి పోతుంటాను. దొవలో వంటేలు పోయకుండా శుభ్రంగా ఉంచండీ అని పలికారు. అది మొదలు ఆ యానాదులు కూడా స్వామివారి పటాన్ని ఆరాధిస్తున్నారు.

దేవునికి దండం పెట్టేవాళ్ళమ్మను శ్రీమతి కాంతమ్మ ఎప్పుడూ ఎగతాళి చేసేది. ఒక రోజు రాత్రి 8గం.. ప్రాతంలో తల్లీ కూతుళ్ళు ఆరుబయటకూర్చొని ఉన్నారు. "అమ్మా నుబ్బరామన్న వాళ్ళు దండంపెట్టే సాయిబాబా వచ్చి నాకు కాగడాపూలమాల వేయమంటున్నారు. మంచంమీద నుంచి లెయ్యమ్మ" అంటుంది కాంతమ్మ. కాంతమ్మకు మాత్రమే కనబడుతున్నారు సాయి. మరునటి గురువారం అదే విధంగా కాగడాపూలమాల తెచ్చి మేము సత్సంగము చేసే

బాబా పటానికి నమర్పించి కూర్చుంది. ఒక ఇరవై నిమిషాల పాటు కన్నార్పక మనలోకంలో లేకుండా ఉండిపోయింది. ఏమని అడిగితే తన దివ్యానుభవాన్ని నేను నోటితో చెప్పలేను. స్వామి మెడలోని పూలమాల విష్ణుచక్రంవలె తిరుగుతుంది. వారు నవ్వుతున్నారు. మీకు కనబడడం లేదా అంటుంది.

గూడూరు C.R. రెడ్డిగారి ఆసుపత్రిలో Sk. మాభాషాగారి భార్యకు ఆపరేషన్ జరిగి ప్రమాదకరంగా వుంది. డాక్టర్లూ, నరుసులూ ఆత్రుతగా పరుగులు తీస్తున్నారు. మాభాషా అక్కడున్న సాయినాధుని పటం ముందు కన్నీటితో ప్రార్థన చేశాడు. వెంటనే సాయి అతని వెనుక వీపుతట్టి "ఏమీ పరవాలేదు! భయపడవద్దు!" అని పలికి మా భాషా ప్రక్కకు తిరిగి చూస్తుండ గానే ఆయన కళ్ళ ఎదుటే అదృశ్యమయ్యారు. కొద్ది నిమిషాల్లో ఆమెకు ప్రమాదం తప్పి ఆరోగ్యంగా ఇంటికి చేరింది. మా గ్రామంలో సాయిబాబా మందిర శంఖుస్థాపన రోజు అక్కడ ఖురాన్ చదివి ప్రార్థన చేసింది.

మా తల్లిగారికి ఒక రోజు అకస్మాత్తుగా మోకాలు వాచి విపరీతంగా బాధపెట్టింది. కలిచేడు ఆసుపత్రిలో ఫోటో తీసినా కారణం అంతు పట్టలేదు. వెంటనే నెల్లూరు తీసుకుపొమ్మన్నారు. నేను సాయి కృపను పరీక్షించవెంచి ఇంత వరకు నేను మిమ్ములను ఏమీ కోరకుండానే పారాయణ చేస్తున్నాను. పిలిచిన పలికే దైవమనేమాట నిజమైతే రాత్రి 10గం.కు ఏ వైద్యం లేకుండానే మాఅమ్మ నడవాలి. అని చెప్పుకొని నెల్లూరు వెళ్ళే ప్రయత్నాలు చేస్తున్నట్లు నటిస్తున్నాను. లేకుంటే ఇంతటి బాధలో వైద్యం చేయించకుండా ప్రార్థనలు చేస్తున్నాడని నిష్ఠురపడతారు. చిత్రంగా రాత్రి 8 గంటలకే ఏ వైద్యం లేకుండా నడవగలిగింది.

శితారాంమైన్-కె. కోటయ్యనాయుడుగారు 75 సం.. వయసులో ఒకప్పుడు అనారోగ్యంతో రెండునెలలు మంచాన పడ్డారు. ఏ డాక్టరు వలన నయంకాలేదు.



బొత్తిగా అన్నం సహించనందున చాలా బలహీనమై చివరి రోజులనుకున్నారు. ఒక రూపాయి ముడుపుగట్టి ఆరోగ్యం బాగైతే విద్యానగర్ మందిరానికి రూ.116/- ఇస్తానని మ్రొక్కారు. శ్రీ సాయి కాబూలీ వాలా రూపంలో దర్శనమిచ్చి "From tomorrow you will be entering in new life" రేపటి నుండి నీవు కొత్త జీవితంలో ప్రవేశిస్తావు అని పలికారు చిత్రంగా తెల్లవారి నుండి అన్నంతినడం మొదలు పెట్టి ఒకవారం లోపల తిరిగి ఆఫీసుకు వెళ్ళగలిగారు.

శ్రీమతి కాంతమ్మకు గుండెనొప్పి, గొంతు పూర్తిగా పూడిపోయి మాటరాలేదు సాయి స్వప్నదర్శనమిచ్చి "నాపాదాలుతాకి నమస్కరించు" గుండె నొప్పి తగ్గుతుంది అని పలికి రెండు వక్కలు మూడు తమలపాకులు ఇచ్చి ఇవి నమలి తిను గొంతు బాగవుతుందన్నారు. మెలుకున వచ్చే సరికి నమ్మశక్యంగాని విధంగా గుండెనొప్పి లేదు సరికదా మామూలు గొంతుతో మాట్లాడగల్గింది.

ఈమెకే మరొకసారి వంటికి నీరొచ్చి నవమాసములు గర్భిణీ స్త్రీ వలె తయారయింది. చిన్న చిన్న వైద్యాలకు తగ్గలేదు. నెల్లూరులో పెద్ద వైద్యం చేయించేందుకు ఆర్థికంగా వీలుకాలేదు. ఒకరోజు బాధ విపరీతమైంది. వంటిమీద గుడ్డ నిలువుకోలేనంత బాధ. ఇంట్లో భర్తలేడు, ఆమె వంటిపై పలుచని గుడ్డకప్పి వినురుతున్నారు. అర్ధరాత్రి ఏడ్చి ఏడ్చి నిద్రపోయారు. స్వప్నంలో బాబా వచ్చి తన మంచాన్ని ఒక్కఅంగలో దాటి ప్రక్కన నిలచి నోరు తెరువు ఈ మాత్రవేస్తానని శనగబేడంత తెల్లని మాత్ర చూపారు. ఆమె భయపడుతుంటే "నేను పెరంకొండలో ఇదే విధంగా బాగలేకుంటే ఈ మందు వేస్తే బాగయింది నోరుతెరువమన్నారు." ఆ మాత్ర 1 మింగగానే బాబా అదృశ్యమై మెలుకువ వచ్చింది. వెంటనే ఆమె బాధలన్నీ మటుమాయమై యధాప్రకారం గుడ్డలు కట్టుకొంది. ఇంకా చిత్రమేమంటే గర్భిణీ స్త్రీకు వలె యున్న ఆమె పొట్ట మామూలుపొట్టవలె తయారయింది. దాంతో దైవచింతనలేని ఈమె భర్తగూడ బాబాకు నివేదించనిదే మంచినీళ్ళు

కూడా తాగని భక్తుడయ్యాడు.

కలిచేడు మందిరం కోశాధికారి అచ్చి రమణయ్యకు సాయి స్వప్న దర్శనమిచ్చి "నిన్ను ఏడుజన్మల నుండి సాకుతున్నానయ్యా" అని ప్రేమగా పలికాడు. ఇలాంటి లీలలెన్నో జరిగాక కలిచేడులో ఒక విధమైన చైతన్యం మొదలైంది. అందరూ బాబాకు మందిరం కట్టించాలని ఉత్సాహపడ్డారు. ఒక భక్తుడు ఇరవై అంకణముల స్థలం కొనిఇచ్చారు. స్కూలు విద్యార్థులు శ్రమదానంచేసి ఆ స్థలంలోని చెట్లుకొట్టి మొక్కలు తీసి శుభ్రం చేశారు.

ఒకరోజు భరద్వాజగారు కలిచేడు వచ్చిఉంటే ఆ మందిరస్థలంలో పాదంమోపి పవిత్రం చేయమని అర్థించాము. వారు ఆ స్థలంలోకి వచ్చాక "కొబ్బరికాయ ఏది" అని అడిగారు. అప్పటికప్పుడు పసుపు, కుంకుమ వేసి టెంకాయకొట్టి కర్పూరం వెలిగించారు. చిత్రాతి చిత్రంగా వాస్తు వాళ్ళంతా వచ్చి మాష్టరుగారు టెంకాయకొట్టిన స్థానాన్ని మందిర ఆవరణ ఈశాన్య దిశగా నిర్ణయించి మిగిలిన స్థలం క్రాస్ ఉందని వదిలేశారు.

ఆ స్థలంలో పూరిపాక వేసుకొని సత్సంగం చేసుకోవాలని మాష్టరు గారి ఆశీస్సుల కొరకు కొందరం వెళ్ళాము.

శ్రీ సాయినాథుని పాదస్పర్శ తగిలిన కొన్ని దశాబ్దాల పాటు పవిత్రమైన పాత ద్వారకామయి ఫ్లోరింగ్‌లోని పెంకు ఒక దానిని ఒక మిత్రుడు బలవంతంచేసి మొన్ననే నాకు ఇచ్చాడు! సాయి సంకల్పం కాబోలు ఈ రోజు మీరు వచ్చారు. ఇది తీసుకువెళ్ళి సాయిమందిర శంకుస్థాపనలో ఉంచుదామని ఆ పెంకు మరియు బాబా కఫ్నీలోని గుడ్డపేలిక మాకు ప్రసాదించి మార్చి 4-1983లో పూజ్య ఆచార్య భరద్వాజగారు శంకుస్థాపన చేశారు. వారి ఆశీస్సులకు పవిత్రమైన గుర్తుగా మందిరంలో పెట్టుకొనే పటం వారినే తీసియివ్వమని మాష్టరు గారిని ప్రార్థించాము.



వారు సరేనన్నారు. ఆ తరువాత విషయం మాష్టరుగారు ఇలా వివరించారు." వారు కోరిన ప్రమాణంలో సాయి చిత్రాన్ని సిద్ధంచేయించి ఇవ్వడానికి అయ్యే ఖర్చు ప్రస్తుత పరిస్థితిలో నాశక్తికి మించినదనిపించింది. అయినా ఇచ్చిన మాట నిలుపుకోమని గదా సాయి చెప్పింది. అందుకు సాయినే సహాయమర్థించాను చిత్రం నేనిల్లుచేరిన కాసేపటికి ఒంగోలు సత్సంగ సభ్యులు శ్రీ పి.వి. రమణారెడ్డిగారు వచ్చి" నిన్న రాత్రి స్వప్నంలో ఎవరో నా చేతికి చలానా కాగితాన్నిచ్చి నీవు ప్రభుత్వానికి రూ.. 754 కట్టాలి అన్నారు. కాగితం మీద సాయిబాబా మందిరం అని వ్రాసి ఉన్నది. తెల్లవారి నేను ఒంగోలు మందిరం తరపున ప్రభుత్వానికి చెల్లించవలసిన కరెంటు వగైరా బాకీ ఏమైనా ఉన్నదేమోనని దానిని సమర్పించమని సాయి నన్నాదేశించారేమోనని తలచి విచారించాను. కానీ అలాంటి వేమీలేవు. అపుడు మిత్రులు మీతో సంప్రదించమన్నారు. అని చెప్పారు. ఆ విషయమై కూలంకషంగా రెడ్డిగారితో చర్చించాక కలిచేడు మందిరానికి నేను తయారు చేయించి యివ్వవలసిన సాయిపటం ఖర్చులో సాయి వారిని కొంత భరించమన్నారని తోచి చప్పాను. పటాన్ని సిద్ధంచేయించి ఊరేగించి ఒంగోలులోని సత్సంగమందిరంలో దానినుంచాము.

నాటి సాయంత్రం సత్సంగ మందిరంలో భజనయ్యాక ప్రక్కనే ఒక భక్తునింట్లో కొద్దిమంది కూర్చొని అంత పటాన్ని నెల్లూరు నుండి కలిచేడు చేర్చడమెలాగా అని చర్చించుకుంటున్నాము. అంతలో స్థానిక భక్తురాలు స్వరాజ్యలక్ష్మిగారు అచ్చటికి వచ్చి, మా యింటికి వృద్ధుడైన ఒక సాధువు వచ్చినట్లు స్వప్నం వచ్చింది. ఇంతకు ముందు భజనలో ఉన్న పటం చూడగానే సాయియే దర్శనమిచ్చారని తోచింది. నేను నెల్లూరు వెడుతున్నాను. ఈ పటం రూపంలో ఉన్న సాయిని కలిచేడు చేర్చించే సేవ నాకిప్పించవలసినది" అన్నారు. సాయి తమ ఏర్పాట్లు తామే చేసుకుంటున్నారని తెలిసి అంగీకరించాము. వారితో ఆ

పటం నెల్లూరు చేరింది. ఆ పటాన్ని చూడగానే ఆమె సోదరుని కుటుంబమంతా సంతోషించారు. కారణం అంతకు కొద్దిరోజుల ముందు ఒక దైవజ్ఞుడు వారింటికి వచ్చి ఆ తేదీన వారింటికొక గొప్ప మహనీయుడు వస్తారు. కుటుంబానికి వారి ప్రసాదం అందగలదని చెప్పారు. సరిగా వారుచెప్పిన తేదీనే పటంరూపంలో సాయి వారిఇంటికి చేరారు. వారంతా ఎంతో వేడుకగా ఆ పటాన్ని పూజించి నాటి రాత్రి భద్రంగా కారులో కలిచేడు చేర్చారు.

మరునటి తెల్లవారు ఝామున నగర సంకీర్తనం చేస్తున్న సత్యసాయి సేవా సమితిలోని భక్తులొకరు సుబ్బరామయ్య ఇంటివరండాలో ఉంచిన ఆ పెద్ద సాయిపటాన్ని చూచి ఆశ్చర్యంతో అది అచ్చటి కెపుడు చేరిందని అడిగారు. వివరం విన్నాక "నాకు తెల్లవారు ఝామున షిరిడీసాయి కలలో కనిపించి నేనింతకుముదే ముక్కుపాడిరంగు కారులో ఇక్కడకు చేరాను" అన్నారని చెప్పారు. నిజంగా ఆ పటం ముక్కుపాడిరంగు కారులోనే వచ్చింది. ఉదయం శంఖుస్థాపన పూర్తయ్యే సమయానికి ఎవరో భక్తులు షిరిడీనుంచి వచ్చి ప్రసాదమందించారు.

సాయినాధుని ఆశీస్సుల ఫలితంగా మందిరం ప్రహరీ గోడలు, గేట్లు పూర్తయ్యాయి. మందిరం పునాదులు గోడలు కూడ పూర్తయ్యాయి. పైన శ్లాబు వేయవలసి ఉంది ప్రస్తుతము సిమెంటురేకులు టెంపరరీగా పెట్టి నిత్యపూజ గురువారం భజన సత్సంగాలు జరుపుకొనుచున్నాము. ఎవరి ఆహ్వానం లేకుండానే ప్రతి గురువారం నూరుమందికి పైగా భక్తులు సత్సంగమునకు హాజరవుతున్నారు. అక్టోబర్ 88 విజయదశమికి శ్లాబు పోయాలని సాయినాధుడు సంకల్పం కలిగించారు. వారిచ్చిన సంకల్పాన్ని వారే నెరవేర్చుకున్నారు. విరాళాలు సమకూర్చుకొనేందుకు మా కమిటీలో ఎవరికి విరామ సమయంలేదు. గనుక నేను (చయిత) పదిరోజుల శెలవు పెట్టి ఎవరికీ ఇబ్బంది కష్టములేని విధంగా మనిషికి ఒక్కరూపాయచొప్పున భిక్షచేసి కనీసం గర్భగుడికైనా స్లాబు పోయాలని



నిర్ణయించుకున్నాను. ఒక రోజు సాయీశుడు ప్రక్క గ్రామంలో ఒక సాయి భక్తునకు స్వప్న దర్శనం యిచ్చి నన్నుచూపి ఈయన యాచన చేయాలను కున్నాడు. ఆ మందిరం పని నీవు చూడవయ్యా" అని ఆదేశించారు. ఆ భక్తుడు నన్ను కలుసుకొని నా సమస్య విని వారే స్వయంగా ఆ స్లాబు పోయించారు. అటు తర్వాత ఒక భక్తుడు ఆవరణం మొత్తం నాపరాళ్ళు పరిపించాడు. మరియొక భక్తుడు రూ. 500-00లు సమర్పించుకున్నాడు. మరియొక భక్తుడు బాబా పటం సురక్షితంగా ఉండేందుకు వెయ్యి రూపాయలకు పైన ఖర్చుచేసి ఒక షోకేస్ సమర్పించారు. మరియొకరిని ప్రేరేపించి దీపస్తంభాలు మొదలైనవన్నీ సాయినాధుడే తెప్పించుకున్నారు.

ఈ గ్రామస్తులపై అవ్యాజమైన ప్రేమతో శ్రీ సాయినాధుడు తన దర్బారు తెరచి ఆశీనులయ్యారు. ఆమహనీయుని అభిమత మెరింగి వారిని తగు విధంగా సేవించి ప్రతి ఒక్కరు దివ్యానుభూతులు పొంది తరించాలని ప్రార్థించుచున్నాను. సాయి సేవకు చరిత్ర పారాయణకు మించిన సాధన వేరొకటి లేదని సర్వులు గుర్తింతురుగాక.

ఈ మందిర నిర్మాణంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఎంతో ప్రేమతో ప్రతి పనిలోను శ్రమదానం చేసిన విద్యార్థులందరినీ సాయీశుడు ఆశీర్వదించి రక్షించాలని ప్రార్థిస్తున్నాను.

భగవంతుడు మననుండి కోరేవి మన మనస్సు, కాలము మాత్రమే. మిగిలిన వన్నీ మన తృప్తి కొరకే. ఇందుకుగాను నేను నిత్యము నియమం తప్పకుండా శ్రీరామ మందిరంలో పిడుగులు పడ్డా సత్సంగం చేయడం, మిట్టమధ్యాహ్నం అన్నాలు తిని ఎండలో చంద్రపారాయణ చేయడమే సాయికృపకు కారణమని తలుస్తాను.

## మా ఇతర ప్రచురణలు

| | | |
|---|---|---|
| 1. | అవధూతలీల | 40-00 |
| 2. | అవధూత బోధామృతం | 15-00 |
| 3. | స్వామి సన్నిధి | 15-00 |
| 4. | శ్రీ వెంకయ్యస్వామి అరవం | 3-00 |
| 5. | స్వామి కృప | 1-50 |
| 6. | పిలిచిన పలికే దైవం | 1-50 |
| 7. | మౌనబోధ | 1-50 |
| 8. | పూజ | 1-50 |
| 9. | ధర్మమూర్తి | 1-50 |
| 10. | శ్రీ మాష్టారి మంచిమాట | 5-00 |
| 11. | అవధూత లీల ఇంగ్లీషు | 30-00 |
| 12. | శ్రీ వెంకయ్య స్వామి ఇంగ్లీషు | 3-00 |
| 13. | నాకు తెలిసిన మాష్టారు 2వ భాగము | 15-00 |
| 14. | వార్తాలాపము | 150-00 |

## రాబోవు గ్రంథములు

| | | |
|---|---|---|
| 1. | వెన్నెల పూలు (శ్రీ వెంకయ్యస్వామి) | 5-00 |
| 2. | అవధూత లీల (అరవం) | 50-00 |
| 3. | శ్రీ మాష్టారి మంచిమాట (2వ భాగం) | 2-00 |

సురేష్ గ్రాఫిక్స్ & ఆఫ్‌సెట్ ప్రింటర్స్ ఫోన్:336422.



# సాయి కృప



ప్రార్థన:- గురుమధ్యే స్థితం విశ్వం విశ్వమధ్యే స్థితో గురుః
గురుర్ విశ్వం నచాన్యోస్తితస్మై శ్రీ గురవేనమః

## ఆశయము - అంకితము

సిద్ధపురుషులచరిత్ర పారాయణ సత్ సంగముల మహిమ తెలుపుటయే. ఈ చిన్ని పుస్తక ఆశయము.

శ్రీ మాష్టారి పాద పద్మములకు
ఈ అనుభూతి సుమం అంకితము.



శ్రీ భరద్వాజ మాష్టర్

సర్వహక్కులు:- స్వామి కృప పబ్లికేషన్స్ ట్రస్ట్, గొలగమూడి

ప్రతులకు:-
**స్వామి కృప పబ్లికేషన్స్**
గొలగమూడి, నెల్లూరు జిల్లా - 524 321.
వెల 1-50పై